ఖమ్మంలో నేడు కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఖమ్మం, జూలై 23: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మంలో బుధవారం పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మంగళవారం తెలిపారు. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, దుస్తులు, సరుకుల పంపిణీలు, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

ఎర్రుపాలెంలో..: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక టీఆర్ఎస్ మండల కార్యాలయంలో బుధవారం వేడుకలు నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వంద శాతం ఫలితాలు సాధించాలి: డీఈవో

మధ్యాహ్న భోజనాన్నిపరిశీలిస్తున్న డీఈవో

చింతకాని/ కొణిజర్ల, జూలై 23: పదోతరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ఇప్పటినుంచే సమష్టిగా కృషి చేయాలని డీఈవో సోమశేఖర శర్మ సూచించారు. లచ్చగూడెం కేజీబీవీలో బోధనాభ్యసన ప్రక్రియ, వంటగది పరిసరాలు, మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రత్యేకాధికారి పాల్గొన్నారు. కొణిజర్ల కస్తూర్బా పాఠశాలను డీఈవో పరిశీలించారు.

మెరుగైన సేవల కోసం కెపాసిటర్ల ఏర్పాటు

మామిళ్లగూడెం, జూలై 23: జిల్లాలోని వినియోదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడమే లక్ష్యంగా ఖమ్మం సర్కిల్ పరిధిలో 12 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేసినట్లు ఎన్‌పీడీసీఎల్ ఖమ్మం ఎస్‌ఈ సురేందర్ మంగళవారం తెలిపారు. మరో 15 కెపాసిటర్ల బ్యాంకులను త్వరలోనే పెడతామని పేర్కొన్నారు.

'పహాణీ రైతులకూ రుణమాఫీ చేయాలి'

కారేపల్లి, జూలై 23: పట్టాబుక్‌తో సంబంధం లేకుండా మాన్యువల్ పహాణీ, మీసేవా పహాణీలపై రుణాలు తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ చేయాలని కారేపల్లి సహకార సంఘం పాలకవర్గం తీర్మానం చేసింది. స్థానిక సొసైటీ కార్యాలయంలో మంగళవారం సొసైటీ పాలకవర్గ సమావేశంలో చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **భూక్యా వీరేంద్ర** తండ్రి : మాత్రు, **వయస్సు** : 40సం॥లు, **వృత్తి** : ప్రభుత్వ ఉద్యోగి, **నివాసం:** ఇ.నెం.3-134, తాళ్ళేసీతండ, పెట్రోలింగ్ ఎదురుగా, ఏదులాపురం గ్రామం, ఖమ్మం రూరల్ మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని, ఏదులాపురం గ్రామపంచాయితీ పరిధిలోని ఏదులాపురం గ్రామ రెవిన్యూ సర్వే నెం.226/ఉ, మింజుమలే, ఖాళీ నివేశన స్థలము ప్లాట్ నెం.3, **డాక్యుమెంట్ నెం. 10668/2021**, విస్తీర్ణము : 124-85 చ॥గ॥ లేక తత్సమానం : 104-39 చ॥మీ॥. గలట్టే ఈ విక్రయాస్తికి సరిహద్దులు : **తూర్పు** : 30 అడుగుల వెడల్పు గల ప్రహాజుడు రోడ్డు, **పడమర** : ఇతరుల ఖాళీ స్థలము, **ఉత్తరం** : ప్లాట్ నెం.2, **దక్షిణము** : ప్లాట్ నెం.3/A.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **రామదాసు వెంకట రామారావు,** S/o : **వీరయ్య, వయస్సు** : 25 సం॥లు, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగి, **నివాసం** : ఇ.నెం.6-21/1 విశ్వనాధపురం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, ముచ్చారం గ్రామ పంచాయితీ, ముచ్చారం రెవిన్యూ శివారు విశ్వనాథపురం గ్రామంలో 6-21/1 (Assessment No. 653) నెంబరు గల ఇంటికి సంబంధించిన ప్రక్కన వున్న విస్తీర్ణం. 245-55 చ॥గ॥లకు సమానమగు 205.27 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 975/2024** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : గుమ్మడి కృష్ణయ్య గారి స్థలము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరము** : గుమ్మడి అప్పారావు గారి ఇల్లు, **దక్షిణం** : రామదాసు వీరయ్య గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **సజ్జా ధర్మరాజు,** S/o : **రామస్వామి, వయస్సు** : 23 సం॥లు, **వృత్తి** : స్టూడెంట్, **నివాసం** : ఇ.నెం. 5-5-189/243/4-W, సంభాని నగర్, ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిష్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలము, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని, పాకబండ సర్వే నెం. 166/C మింజుమలె, (అయిటం నెం.1లో), ఖాళీ స్థలము - part of Plot No.14 - విస్తీర్ణము. 178.11 చ॥గ॥ = 148.92 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 8892/2012** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : 20'-0'' వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 13, **ఉత్తరము** : ప్లాటు నెం. 14 పార్ట్, **దక్షిణం** : పాండవుల భాస్కర్ గారి ప్లాటు నెం. 14 పార్ట్.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **బానోత్ రమణకుమార్,** S/o : **భద్రు, వయస్సు** : 31 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 3-61, హర్యతండ, రఘునాథపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిష్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం రెవిన్యూ మండలము, హర్యతండ గ్రామ పంచాయితీ పరిధిలోని, ఈర్లపూడి రెవిన్యూ గ్రామము హర్యతండ గ్రామకంఠం నందు గల R.C.C. Roof గృహము ఖాళీ స్థలయుక్తముగా గల గ్రామ పంచాయితీ ఇ.నెం. 2-12 (Assessment No. 112)నకు చెందిన ఖాళీ స్థల విస్తీర్ణము. 229-50 చ॥గ॥లు = 191-89 చ॥మీ॥లు, నిర్మాణ వైశాల్యము. R.C.C. Roof House : 890-66 Sq.Fts., మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరి సహితముగా **డాక్యుమెంట్ నెం. 2964/2024** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : బానోత్ శ్రీను గారి గృహము, **పడమర** : బానోత్ మంగ గారి గృహము, **ఉత్తరము** : బానోత్ శ్రీను గారి గృహము, **దక్షిణం** : గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Title: Syndicate

ఖమ్మం మెయిన్ శాఖ (0775)
1-7-70, మధుకాన్ కాంప్లెక్స్, ఖమ్మం.
తెలంగాణ, cb775@canarabank.com

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 28-08-2024న ఉ. 11.30 గం. నుండి మ. 12.30 గం. వరకు (అమ్మకం ముగిసేంతవరకూ ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధి గల అపరిమిత పొడిగింపులతో). బయానా దాఖలులకు చివరి తేది: 27-08-2024న సా. 4.00 గం. వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా **కెనరా బ్యాంక్**కు బకాయిలు + దానిపై పర్యవసించిన పడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు: 01. మనోజ్ కుమార్ నున్న (రుణగ్రహీత), తండ్రి సత్యనారాయణ, ఇ.నెం.1-122, చైతన్య నగర్, ఖమ్మం-507004, **02. నున్న సత్యనారాయణ (సహరుణగ్రహీత మరియు తనఖాదారు): తండ్రి విశ్వనాథం,** ఇ.నెం.1-122, చైతన్య నగర్, ఖమ్మం-507004.

మొత్తం బకాయి: రూ. 10,29,821.31 (పది లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు, వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరణ: ఖమ్మం, ఖమ్మం రూరల్ మండలం, పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధి, రెవెన్యూ గ్రామం, ఏదులాపురలోని సర్వే నెం.221/ఎ1, 221/ఇ1 మరియు 222/ఎ1లో ప్లాట్ నెం.2 కలిగిన 204.00 విస్తీర్ణపు నివాస ఖాళీ స్థలం యావత్తు, సరిహద్దులు: తూర్పు: 30 అ.రోడ్, పడమర: ఇతరుల ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.3.

రిజర్వు ధర: రూ. 15,60,600/- **బయానా: రూ. 1,56,060/-**

ఆస్తిని 23-08-2024న ఉ.10.00 గం. నుండి సా. 4.00 గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయాలి లేదా RTGS/NEFT వివరాలు: **కెనరా బ్యాంక్, ఖమ్మం శాఖ, A/c. No. 209272434, IFSC కోడ్: CNRB0000775 అకౌంట్ జమకు 27-08-2024న లేదా ఆలోగా సా. 4.00 గం.వరకు** RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయాలి.
*బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు.
*ఆస్తి బ్యాంక్ లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనత క్రింద కలదు.
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళలలో **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఖమ్మం శాఖ** వారిని సంప్రదించవచ్చును, ఫోన్ నం. **9448117115**

తేది: 23-07-2024, ప్రదేశం: వరంగల్ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

30న పంప్‌హౌస్-2 ట్రయల్ రన్

- యుద్ధప్రాతిపదికన 'సీతారామ' పనులు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

ఖమ్మం, జూలై 23: సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పనులు ఈ నెల 30 వరకు పూర్తిచేసి ఆగస్టులో ఏన్కూరు కెనాల్ (18ఎల్) ద్వారా సాగునీటిని సరఫరా చేసేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 3 పంపుహౌస్‌ల్లో బీజీ కొత్తూరు వద్ద మొదటి పంపుహౌస్ ట్రయల్ రన్ గత నెల 27న విజయవంతమైనట్లు పేర్కొన్నారు. పూసుగూడెం వద్ద గల 2వ పంపుహౌస్‌ను జూలై 30న, కమలాపురం వద్ద గల 3వ పంపుహౌస్‌ను ఆగస్టు 9న ట్రయల్ రన్ వేయనున్నట్లు తెలిపారు. ఆగస్టులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చైనా సాంకేతిక నిపుణులు బృందం వీసాల కోసం కృషిచేసిన ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి వారోత్సవాలు

ఖమ్మం, జులై 23: ఆర్టీసీ ప్రమాదరహిత వారోత్సవాలను బుధవారం నుంచి ఈ నెల 30 వరకు రీజియన్‌లోని ఏడు డిపోల్లో నిర్వహించనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం సరిరామ్ మంగళవారం తెలిపారు.

మేరీ సేవలు అభినందనీయం

ఖమ్మం సిటీ, జూలై 23: జిల్లా ఆసుపత్రిలో డైటీషియన్‌గా విధులు నిర్వహించిన సూర్యపోగు మేరీ సేవలు అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్ అన్నారు. ఇటీవల బదిలీల్లో భాగంగా ఆమె వెళ్తున్న సందర్భంగా పలువురు వైద్యాధికారులు మంగళవారం ఆమెను సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.

బీటెక్ విద్యార్థినికి ఆర్థికసాయం

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 23: ఇంజినీరింగ్ ఫీజు చెల్లించలేని నిరుపేద విద్యార్థిని కే.మనోజ్ఞకి జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ నిర్వాహకులు మంగళవారం ఆర్థికసాయం అందించారు. రూ.35 వేలు చెక్కును విద్యార్థినికి అందించారు. అలాగే, శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు వాసిరెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో రాత పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 23: పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నగరంలోని పలు పాఠశాలల్లో నిర్వహించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఉస్మానలీ, శేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిలో సదరం క్యాంప్

ఖమ్మం సిటీ, జూలై 23: దివ్యాంగులకు అర్హత సర్టిఫికెట్లు జారీ చేసేందుకు మంగళవారం జిల్లా ఆసుపత్రిలో సదరం క్యాంప్ నిర్వహించారు. వివిధ విభాగాల్లో కలిపి 136 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 67 మంది అర్హత సాధించగా.. 69 మంది తిరస్కరణకు గురయ్యారు. ఆన్‌లైన్‌లో 160 మంది దరఖాస్తులు చేసుకోగా 136 మంది హాజరయ్యారు. గతంలో తిరస్కరించబడిన మరో 28 మందికి కూడా ఇప్పుడు వైద్య పరీక్షలు చేశారు.

బస్తీ దవాఖానల తనిఖీ

ఖమ్మం, జూలై 23: నగరంలోని వైఎస్సార్ నగర్, పాత మున్సిపల్ ఆఫీస్‌లోని బస్తీ దవాఖానలను కేఎంసీ కమిషనర్ అభిషేక్ మంగళవారం తనిఖీ చేశారు. 'డాక్టర్లు సమయానికి వస్తున్నారా?' అని తెలుసుకున్నారు. 'ఏమేమి మందులు అందుబాటులో ఉన్నాయి? రోజుకి ఎన్ని టెస్టులు చేస్తున్నారు? ఎంతమంది రోగులు వస్తున్నారు' అని అంశాలను పరిశీలించారు. రోటరీనగర్ జంతు సంరక్షణ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు.

టెండర్ల ఓపెన్ ప్రక్రియ వాయిదా

ఖమ్మం, వ్యవసాయం, జూలై 23: ఉచిత చేపపిల్లల పంపిణీకి సంబంధించిన ప్రక్రియ వాయిదా పడినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయశర్మ మంగళవారం తెలిపారు. ఆశించిన మేర టెండర్లు దాఖలు కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. టెండర్ల స్వీకరణకు ఆగస్టు 2వ వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు.

డీసీసీబీలో 13 మందికి ప్రమోషన్లు

ఖమ్మం వ్యవసాయం, జూలై 23: ఖమ్మం డీసీసీబీలో పనిచేస్తున్న 13 మంది ఆఫీస్ సబార్డినేటర్లకు స్టాఫ్ అసిస్టెంట్‌లుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు అధికారులు మంగళవారం బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో వారికి ఉత్తర్వులు అందజేశారు.

'ఎల్ ఈడీ ట్యూబ్‌లైట్ల'పై అవగాహన

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 23: పర్యావరణ హితమైన ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ తయారీ, వినియోగం పట్ల సైన్స్ మ్యూజియం ఆవరణలో మంగళవారం అవగాహన కల్పించారు. ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు, ఉపాధ్యాయుడిని కలిపి శిక్షణ ఇచ్చారు. డీఎస్‌వో జగదీశ్వర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బేబీమూన్‌లో స్పెల్‌బీ పోటీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 23 : ఖమ్మంలోని బేబీమూన్ పాఠశాలలో మంగళవారం సెమీ ఫైనల్ స్పెల్ బీ పోటీలు నిర్వహించారు. రెండు, మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్, టీచర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ హెల్త్ వలంటీర్లకు సన్మానం

ఖమ్మం, జూలై 23: ఆర్టీసీ ఉద్యోగులకు వైద్యసేవలు అందించిన హెల్త్ వలంటీర్లను సన్మానించడం సంతోషంగా ఉందని ఆర్టీసీ ఖమ్మం ఆర్ఎం సరిరాం పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో ఖమ్మం జిల్లాకు చెందిన హెల్త్ వలంటీర్లను మంగళవారం సన్మానించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాకు చెందిన హెల్త్ వలంటీర్లు హాజరయ్యారు.

వీసీలో రైతులతో డీఏవో సమావేశం

వైరా రూరల్, జూలై 23: మండలంలోని ఖానాపురం రైతువేదికలోని రైతులతో డీఏవో విజయనిర్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమావేశమయ్యారు. ఎరువుల దుకాణాలు తనిఖీలు, రుణమాఫీ లబ్ధి వంటి అంశాలపై చర్చించారు. ఏవో పవన్‌కుమార్, ఏఈవోలు, ఏడీ ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

ఏఈవోలతో ఏడీఏ సమీక్ష

పెనుబల్లి, జూలై 23: రైతుబీమాపై మండల కేంద్రంలోని రైతువేదికలో ఏఈవోలతో ఏడీఏ నరసింహారావు మంగళవారం సమీక్ష నిర్వహించారు.

విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి

చేను వద్ద మోటర్ ఆన్ చేస్తుండగా ప్రమాదం

రఘునాథపాలెం, జూలై 23: నీళ్ల కోసం మోటర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి యువ రైతు మృతిచెందాడు. ఈ ఘటన రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఈర్లపూడి గ్రామానికి చెందిన యువ రైతు ముత్తంశెట్టి నర్సింహారావు(27) తనకున్న రెండెకరాల్లో ఈ ఏడాది పత్తి సాగు చేశాడు. వరుస వర్షాలు కాస్త తెరిపివ్వడంతో చేనులో కలుపు మందు కొట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో నీళ్ల కోసం బోర్ వద్ద మోటర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు నర్సింహారావుకు ఏడాదిన్నర క్రితమే పెళ్లి కాగా.. భార్య, ఆరు నెలల పాప ఉన్నారు. కాగా.. ఇంటి వద్ద అప్పుడే కుమార్తెను ఆడించి వెళ్లిన నర్సింహారావు కాసేపట్లోనే విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామంలో అందరితో సరదాగా ఉండే నర్సింహారావు మరణవార్తతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

జ్వరం, ఫిట్స్‌తో ఆరేళ్ల బాలుడి మృత్యువాత

అక్షత్ (ఫైల్)

తిరుమలాయపాలెం, జూలై 23: తిరుమలాయపాలేనికి చెందిన ఓ బాలుడు జ్వరంతో మృత్యువాతపడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. తిరుమలాయపాలేనికి చెందిన బైక్ మెకానిక్ గొలుసు ఉమేశ్, స్వాతి దంపతులకు ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. అయితే కుమారుడు అక్షత్ (6)కు సోమవారం ఆకస్మికంగా జ్వరం వచ్చింది. ఆ వెంటనే వాంతులు, విరేచనాలు మొదలయ్యాయి. దీంతో తలిదండ్రులు వెనువెంటనే ఆ బాలుడిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఆ బాలుడికి ఫిట్స్ కూడా వచ్చి పరిస్థితి విషమంగా మారడంతో వైద్యుల సలహా మేరకు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆ బాలుడిని పరీక్షించిన అక్కడి వైద్యులు అప్పటికే అతడు మృతిచెందినట్లు తెలిపారు. బాలుడు మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ప్రేమించిన యువతి మృతిని తాళ లేక బలవన్మరణం

చింతకాని, జూలై 23: ప్రేమించిన యువతి మృతిని తాళలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చింతకాని మండలంలో చోటుచేసుకుంది. చింతకాని పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి సతీశ్ (24) అనే యువకుడికి ప్రవళిక అనే యువతి రెండేళ్ల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైంది. తరువాత అది ప్రేమగా మారింది. అయితే క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆ యువతి.. 20రోజుల క్రితం మృతిచెందింది. ఆమె మృతిని జీర్ణించుకోలేక తీవ్ర మనస్తాపంతో ఉన్న సతీశ్.. మంగళవారం ఉదయం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. తరువాత పొలం పనుల నుంచి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు.. కుమారుడు ఫ్యాన్‌కు వేళాడుతుండడాన్ని గమనించి బోరున విలపించారు. చుట్టుపక్కల వారిని పిలిచి చూడగా సతీశ్ అప్పటికే మృతిచెందాడు. ఎస్సై నాగుల్‌మీరా ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆ యువకుడి మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నాడు. తండ్రి రవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

కొణిజర్ల, జూలై 23: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని పల్లిపాడు వద్ద మంగళవారం చో